క్లుప్తంగా

ఎంఈఓకు సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పామూరు: మండలంలోని మార్కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో హెచ్‌యం చావా శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గతంలో పాఠశాలగా హెచ్ఎంగా పనిచేస్తూ వెలిగండ్ల మండల రెండవ విద్యాశాఖాదికారిగా పదోన్నతిపై వెళ్లిన దేవిరెడ్డి రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి రామిరెడ్డి కృషి ఎనలేనిదని, వృత్తినే దైవంగా భావించి అందరిమన్ననలు పొందారన్నారు. మచ్చా ప్రసాదు, ఎ.వెంకటేశ్వరరెడ్డి, శ్రీను, మచ్చా రమేష్, విజయ, మడతల చైతన్య, మోహన్, పైడాల శ్రీను పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయంతో ఆదాయం, ఆరోగ్యం వస్తుందని యూనిట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి అన్నారు. కందులూరులో రైతు సాధికార సంస్థ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో మన్నం వెంకయ్య స్థలంలో ఏటీఎం మోడల్ యూనిట్ గురువారం వేశారు. వీఏఏ సుజాత, ఐసీఆర్పీ మరియమ్మ, సుజాత పాల్గొన్నారు.

తండ్రీకూతుళ్లకు జాతీయ స్థాయి పతకాలు



బంగారు పతకం సాధించిన తన్నీరు రామ్మూర్తి



కాంస్య పతకం సాధించిన తన్నీరు భార్గవి

సింగరాయకొండ: జాతీయ స్థాయి రెజ్లింగ్ గ్రాపిలింగ్ విభాగంలో మండలానికి చెందిన తండ్రి కూతుళ్ల అత్యుత్తమ ప్రతిభ కనబరచి బంగారు, కాంస్య పతకాలు సాధించారు. హర్యానా రాష్ట్రంలోని రోతక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీలో సెప్టెంబరు 29 నుంచి అక్టోబర్ 2 వరకు జరిగిన జాతీయ స్థాయి అండర్ 64 కేజీల జూనియర్ విభాగంలో తన్నీరు భార్గవి కాంస్య పతకం సాధించారు. ఆమె తండ్రి, కోచ్ తన్నీరు రామ్మూర్తి 41 నుంచి 45 సంవత్సరాల వెటరన్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించి నేషనల్ రిఫరీగా అర్హత సాధించారు. గ్రామస్తులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

సమన్వయంతో ముందుకు సాగండి

కనిగిరి రూరల్: ప్రతి గ్రామంలో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీ రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పామూరు మండలంలోని కోడిగ్లపాడు, నుచ్చుపొద, నర్రమారెళ్ల తదితర పంచాయతీల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ అందచేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో వారికి జరిగిన లబ్ధి గూర్చి ప్రతి ఇంట్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు క్షుణ్ణంగా వివరించి, ఫ్యాను గుర్తుకు ఓటు వేసే విధంగా చైతన్య వంతులను చేయాలన్నారు. ప్రతి బూత్‌లో మెజార్టీ వచ్చేలా సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామ స్థాయిలో ఏదైన సమస్యలుంటే తక్షణం తన దృష్టికి తీసుకువాలన్నారు. రంగనాయకులరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

పామూరు: రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు ఎంపికైనట్లు ఎస్ఓ కటకం సజన, పీఈటీ వై.సుజాత తెలిపారు. స్థానిక కేజీబీవీలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఓ సజన మాట్లాడుతూ కందుకూరు టీఆర్ఆర్ జూనియర్ కళాశాలలో బుధవారం సాయంత్రం జరిగిన అండర్19 హ్యాండ్‌బాల్ పోటీల్లో విద్యాలయంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి చెందిన కె.హేమలత, 9వ తరగతికి చెందిన వై.ప్రవంతి, 10వ తరగతికి చెందిన యం.మానసలు విశేష ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయిలో జరిగే హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

అక్రమార్కుల చేతుల్లో కలప

జరుగుమల్లి: మండలంలోని కె.బిట్రగుంట పీడబ్ల్యూడీ చెరువులో దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. గురువారం గుర్తు తెలియని వ్యక్తులు తుమ్మ చెట్లు నరికి గుట్టగా పోసి తరలించేందుకు సిద్ధం చేశారు. గ్రామస్తులు ఇరిగేషన్ ఏఈ మధుబాబుకు ఫోన్ చేయగా.. వర్కు ఇన్‌స్పెక్టర్‌ని పంపించారు. కేసు నమోదు చేయకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వెలిబుచ్చుతున్నారు. మూడు రోజుల క్రితం ఐదు టన్నుల తుమ్మ చెట్లు తరలించారు. చెరువులో లక్షలాది రూపాయలు విలువ చేసే తుమ్మ, చిల్ల చెట్లున్నాయి. పంచాయతీ ద్వారా వేలం నిర్వహించి, ప్రభుత్వ ధనం కాపాడాలని అంతా కోరుతున్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద వర్గాలకు వరం లాంటిదన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య రక్షణ, భరోసా కల్పించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశమన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రకాష్‌రావు, ప్రియార్ష నంద, ఫణీ, రాంబాబు, ప్రదీప్‌కుమార్, శ్రీనివాసులు వైద్య పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రోగులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ ప్రకాశం, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీ, సీహెచ్ సాల్మన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, కమిషనర్ డీవీఎస్ నారాయణ, డీఐఓ పద్మజ, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సృజన, సీడీపీఓ సరోజని, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. వాగుపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి లు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, సిద్దారెడ్డి, మిట్టా రమేష్, మహేంద్రారెడ్డి, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ చేరాలి

జరుగుమల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష అందరికీ అందించాలని వైఎస్సార్ సీపీ కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. కె.బిట్రగుంట సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. గత ప్రభుత్వం ప్రజలచే ఓట్లు వేయించు కుందే కాని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. బత్తిన మదన మనోహర రావు, తాటికొండ రామచంద్రరావు, డాక్టర్.పి. సుజయ్ కుమార్, ఎంపీడీఓ కె.జలజాక్షి. తహసీల్దార్ యస్. ఉషారాణి, డాక్టర్లు కె.వెంకటేశ్వర నాయుడు, గంగా శిరీష, సరస్వతి, రేష్మి. పి. వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచి యాటగిరి నాగరాజ్యం, ఎంపీటీసీ అడకా సుజాత, కుండా చెంచిరెడ్డి, నల్లపురెడ్డి భాస్కరరెడ్డి, కొత్తపల్లి వెంకారెడ్డి, యస్.కె. షఫీ పాల్గొన్నారు.

కొండపి (సింగరాయకొండ): జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మేలు జరుగుతుందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. కొండపి మండలం పెద్ద కండ్లగుంట గ్రామ సచివాలయం వద్ద గురువారం మాట్లాడారు. 367 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ అనూష తెలిపారు. సర్పంచ్ సత్యం పంతులు, జెడ్పీటీసీ సభ్యురాలు అరుణకుమారి, ఆరికట్ల కోటిలింగయ్య, గొట్టిపాటి మురళి పాల్గొన్నారు.

మర్రిపూడి: ప్రజారోగ్యానికి ప్రధాన్యతను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. అంకేపల్లిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీడీఓ ఎన్. సుదీప్, ఈఓఆర్డీ శ్రీనివాసులు, ఎంఈఓ కోటిరెడ్డి, సర్పంచ్ తిరుపతమ్మ పంచాయతీ కార్యదర్శి గాయత్రి పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని సోమరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈనెల 6వ తేదీ శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎన్ వంశీధర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొండపి (సింగరాయకొండ): కొండపి మండలంలోని ఇలవర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈమేరకు డాక్టర్ అనూష తెలిపారు.

పొన్నలూరు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులతో ప్రజలకు మేలు జరుగుతుందని సర్పంచ్ సిరిగిరి శ్రీదేవి అన్నారు. మాలపాడులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు, కీర్తి, కల్పన, కృష్ణచైతన్య, పిల్లి తిరుపతిరెడ్డి, సిరిగిరి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-2 పరిధిలో లోటస్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా, డాక్టర్ ధీరేందర్‌కుమార్, డాక్టర్ వంశీధర్, డాక్టర్ ఉజ్వల, పంచాయతీ కార్యదర్శి సునీల, వైఎస్సార్ సీపీ నాయకులు జాన్‌కిషోర్, ఆదాం, సవళం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

టంగుటూరు: జగనన్న ఆరగ్య సురక్ష వైద్య శిబిరానికి వస్తున్న ప్రజలకు మెరుగైన వెద్య సేవలందించాలని డీఎల్‌డీఓ ఉషారాణి అన్నారు. మల్లవరప్పాడు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న శిబిరాన్ని పరిశీలించారు. పీహెచ్ డాక్టర్ ప్రసాద్ బాబు, వైద్యులు రిహానా, సుప్రియ, విజయేంద్ర పాల్గొన్నారు.

వెలిగండ్ల: ప్రతి పేదవాడి ఆరోగ్య సమస్యలు గుర్తించి ఉచితంగా ప్రత్యేక వైద్యనిపుణులతో మెరుగైన వైద్య సేవలు అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం లక్ష్యమని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మరపగుంట్ల గ్రామ సచివాలయం పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీపీ, సుగర్, కంటి పరీక్షలు, ఇతర పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీడీఓ సుకుమార్, తహసీల్దార్ ఎస్ వాసు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యం

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. మండలంలోని ముప్పళ్లపాడులో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. అనంతరం ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి బీపీ, సుగర్ పరీక్షలు చేయించుకున్నారు. క్యాంపులో 220 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఎంపీడీఓ కె.లలిత, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, ఏఓ క్రిష్ణారావు, కార్యదర్శి శ్రావణ సంధ్యా, డాక్టర్లు మెడికల్ అధికారి మూరక ప్రతాపురెడ్డి, మాధురి, మహబూబ్ జెహేరా పాల్గొన్నారు.

పామూరు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ అందుబాటులోనే మెరుగైన వైద్యం అందుతోందని తహసీల్దార్ అవుల సురేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో గురువారం సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 515 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, ఖాదర్‌బాషా, ఈఓఆర్డీ కేఎల్.శ్రీనివాసరావు, రత్నకుమార్, ఎంఎల్‌హెచ్‌పీ జె.సురేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి సంపూర్ణ రక్షణగా నిలుస్తోందని తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని అరివేముల ఉన్నతపాఠశాలలో సర్పంచ్ సన్నపురెడ్డి రాధా రుక్మిణమ్మ అధ్యక్షతన గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ, నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. పేద, ధనిక తేడాలేకుండా అందరికీ కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఈసందర్భంగా వైద్యులు 323 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ ఎం దేవమాధురి, సన్నపురెడ్డి ప్రకాష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు మేడబోయిన అటేలయ్య, సచివాలయ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకృపావరం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



పెద్ద కండ్లగుంట క్యాంపులో మాట్లాడుతున్న వరికూటి



మల్లవరప్పాడులో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ ఉషారాణి



మరపగుంట్లలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీటీసీ



ముప్పళ్లపాడులో జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న ఎంపీపీ గాయం సావిత్రి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు



అరివేముల వైద్యశిబిరంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ రామచంద్రరావు



మాలపాడులో పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు



జరుగుమల్లిలో మాట్లాడుతున్న అశోక్‌బాబు



అంకేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి



వైద్య శిబిరాన్ని పర్యవేక్షణ చేస్తున్న ఎంపీడీఓ షేక్ జమీఉల్లా

సంక్షేమమే ధ్యేయంగా జనరంజక పాలన

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం జనరంజక పాలన అందిస్తోందని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని వాలిచర్ల సచివాలయ పరిధిలోని నందిరెడ్డిపల్లిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో కుల, మత, వర్గాలకు అతీతంగా సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించారని కొనియాడారు. నాడు-నేడు నిధులతో పాఠశాలలన్నీ సుందరంగా తయారయ్యాయని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీల నేతలు ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు 14 ఏళ్ల సీఎంగా ఉండి ప్రజలకు చేసింది ఏం లేదన్నారు. జగనన్న సీఎం పదవి చేపట్టిన నాలుగేళ్లలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో చక్కని సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ కత్తి మరియ బాబు, వైఎస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఏరువ వెంకటరెడ్డి సచివాలయ కన్వీనర్ మద్ది తిరుపతయ్య, మండల మహిళా అధ్యక్షురాలు కాస్తల బేబి, ఇతర సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధిని వివరిద్దాం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ పాలనలో పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవనలో గురువారం ఎందుకు ఆంధ్రకు వైఎస్ జగన్ కావాలి అనేక కార్యక్రమంపై పార్టీ ప్రజా ప్రతినిధుల, నాయకుల, కార్యకర్తల, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో సైతం నవరత్నాల పథకాల ద్వార ప్రజలను ఆదుకున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య రక్షా వంటి పథకాలను అమలు చేస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్ పరిపాలన సాగిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. టీడీపీ నేత చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గత టీడీపీ పాలన మొత్తం అవినీతిమయమేనన్నారు. టీడీపీ హయాంలో పచ్చచొక్కాల వారికే సంక్షేమ పథకాలు అందేవన్నారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదని, అర్హులందరికీ ఇంటికే పథకాలు వచ్చి చేరుతున్నాయన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు ప్రతి ఇంటిని సందర్శించి, వారికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ లబ్ధిని వివరించాలన్నారు. మండంలోని 20 సచివాలయాలను 30 రోజుల్లో ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు అందరూ కలిసి తిరగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైస్ ఎంపీపీలు లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, ధనుంజయ్, కోప్షన్ సభ్యుడు రహీం, సీహెచ్ సాల్మన్, జేసీఎస్ మండల కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కోటమ్మ, సిద్దారెడ్డి, శ్రీహరిరెడ్డి, పోతు రమణారెడ్డి, అంకిరెడ్డి, నాగేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ యాకోబు, కొండయ్య, సర్పంచ్ బ్రహ్మారెడ్డి, అంకిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్

నివేశన స్థలాలు ఆక్రమించారని నిరసన



పట్టాలు చూపుతున్న వికలాంగులసంఘం అధ్యక్షుడు హజరత్, వికలాంగులు

పామూరు: పామూరు సమీపంలో 565 జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వేనంబర్ 447లో 2008లో వికలాంగులైన తమకు అప్పటి తహసీల్దార్ ఇచ్చిన నివేశనాస్థలాలను కొందరు ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు కందికట్టు హజరత్, పలువురు గురువారం నివేశనా స్థలం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి తహసీల్దార్, ప్రస్తుత కనిగిరి ఆర్డీఓ తోట అజయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి లేఅవుట్ వేయించి వికలాంగులైన మాకు నివేశనాస్థల పట్టాలు ఇచ్చారన్నారు. అక్రమంగా కొందరు ప్లాట్ల వ్యాపారులు మా స్థలాలను ఆక్రమించి విక్రయించారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాజేష్, పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కోలేకే దిగజారుడు మాటలు

- మంత్రి రోజాపై అనుచిత వ్యాఖ్యలు సహించం
- మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి

కనిగిరి రూరల్: మంత్రి రోజాపై అసభ్యకరంగా, అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ నేత, మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణను మహిళలు ఊరికే వదిలిపెట్టరని, తగిన బుద్ధి చెబుతారని మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ దుశ్శాసన పార్టీగా అభివర్ణించారు. మంత్రి రోజాను ఒక మహిళ అని కూడా చూడకుండా టీడీపీ నేత సత్యన్నారాయణ అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే దిగుజారుడు ఆరోపణలు చేస్తున్నాడని తీవ్రంగా మండిపడ్డారు. పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాతరెడ్డి మాట్లాడుతూ టీడీపీ నేతల వ్యాఖ్యలకు మహిళా సమాజం క్షమించదని, అవసరమైతే చెప్పులతో కొడతారని ఘాటుగా విమర్శించారు. టీడీపీ నేత ఒక మహిళపై అసభ్యకర వ్యాఖ్యలు చేస్తే చంద్రబాబు, లోకేష్ బాబు, ఇతర టీడీపీ నేతలు వెకిలి నవ్వులతో సమర్థించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి మహిళా సాధికారతకు, ఆర్థిక, రాజకీయ, అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. రోజాను రాజకీయంగా ఎదుర్కోలేక చంద్రబాబు హయాంలో అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసి మహిళా వ్యతిరేకతను చాటారని గుర్తు చేశారు. తెలుగుదేశం నాయకులారా తస్మాత్ జాగ్రత్త- ఖబర్దార్ అని వైఎస్సార్ సీపీ మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ మహిళా నాయకులు హెచ్చరించారు. కౌన్సిలర్లు దేవకి సత్యవతి, ఎస్‌కే జాస్మిన్, పసుపులేటి దీప, రామనబోయిన ప్రశాంతి, నాయకులు సులోచన, ఆదిలక్ష్మి, నాగూర్‌బీ, భారతి, గంజి సుజాత, పద్మ, మరియమ్మ, రాధ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పులి శాంతి, తమ్మినేని సుజాత

సస్యరక్షణతో అధిక దిగుబడులు

కొండపి (సింగరాయకొండ): కందిలో సకాలంలో సస్యరక్షణ చర్యలు పాటించడం ద్వారా తెగుళ్లను నివారించి అధిక దిగుబడులను సాధించవచ్చని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి. వెంకటేశ్వరరెడ్డి సూచించారు. గుర్రప్పడియలోని కందిపైరును గురువారం పరిశీలించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఎం. జాహ్నవి, వ్యవసాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చింతలచెరువు జన్మదిన వేడుకలు



పామూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పామూరు: రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డిలు పలువురు నాయకుల నడుమ కేక్‌నుకోసి పంచిపెట్టారు. అనంతరం స్థానిక సీహెచ్‌సీలో డాక్టర్ సుభానిబాషతో కలిసి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీచేశారు. కార్యక్రమంలో శ్యామల మాల్యాద్రిరెడ్డి, కేతు ఎస్‌వి.బ్రహ్మారెడ్డి, ముడియాల అనంతరెడ్డి, ప్రహ్మాద, యం.మోహన్‌రెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, సీహెచ్.రమణయ్య, కోటపాటి కన్నారెడ్డి, అంబవరపు లక్ష్మీనారాయణరెడ్డి, పుట్లూరి రవీందర్‌రెడ్డి, మునగల రామసుబ్బారెడ్డి, సీహెచ్.రాజమోహన్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

వీసీపల్లి: రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో చింతలచెర్వు అభిమానులు కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గోపవరపు బొర్రారెడ్డి, నరాల కొండారెడ్డి, మూలె నారాయణరెడ్డి, సంగన కోటిరెడ్డి, మూలె కృష్ణారెడ్డి, చలమారెడ్డి, గోపవరపు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.